www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 9 సెప్టెంబరు 2024
5
పశ్చిమ గోదావరి

నేడు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఈనెల 9వ తేదీన సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, అంగన్‌వాడీ సెంటర్లకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సెలవును అన్ని పాఠశాలలూ తప్పనిసరిగా అమలు చేయాలని, అమలు చేయని పాఠశాలలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

వీడని ముసురు.. కొల్లేరుకు ఆగని వరద..!

వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షం
ఏజెన్సీలో పొంగుతున్న వాగులు, వంకలు
కొల్లేరు లంకగ్రామాల్లోకి వరదనీరు
ఏలూరు, కైకలూరు ప్రధాన రహదారిపై ఐదడుగుల వరదనీరు
బిక్కుబిక్కుమంటూ లంకగ్రామాల ప్రజలు
మళ్లీ గోదావరికి పెరుగుతున్న వరద
వరిసాగుపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

మండవల్లి మండలం నిచ్చుమిల్లి గ్రామంలో వరద ప్రాంతాల్లో ట్రాక్టర్లపై పర్యటిస్తున్న అధికారులు

రెండు జిల్లాల ప్రజానీకాన్ని వరద భయం వెంటాడుతోంది. గోదావరికి వరద నీరు తగ్గుముఖం పట్టినట్లేపట్టి మళ్లీ పెరుగుతున్న పరిస్థితి నెలకొంది. మరోపక్క కొల్లేరుకు వరదనీరు పోటెత్తడం రెండు జిల్లాల ప్రజానీకాన్ని తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. మరో పక్క వాయుగుండం ప్రభావంతో గడిచిన రెండు రోజులుగా వీడని ముసురుతో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. జనం ఇంటి నుంచి కాలు బయటపెట్టలేని పరిస్థితి నెలకొంది. జనం జీవనం పూర్తిగా స్తంభించింది. గతంలో ఎన్నడూచూడని విధంగా వరదలకు రెండు జిల్లాల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుడమేరులో నుంచి వరదనీరు కొల్లేరుకు పోటెత్తుతోంది. దీంతో కొల్లేరులో నీటిమట్టం 3.4 మీటర్లకు చేరడంతో ఉగ్రరూపం దాల్చింది. దీంతో ఏలూరు, కైకలూరు ప్రధాన రహదారిపై ఐదు అడుగుల మేర వరదనీరు ప్రవహిస్తోంది. వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రోజురోజుకూ కొల్లేరుకు వరదనీరు పెరుగుతుండడంతో లంకగ్రామాలను వరద చుట్టుముడుతోంది. మండవల్లి మండలంలోని తక్కెళ్లపాడు, కొవ్వాడలంక, నిచ్చుమిల్లితో పాటు దాదాపు 18 గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న పరిస్థితి నెలకొంది. ఏలూరు మండలంలోని మొండికోడు, కోమటిలంక, యాగనమిల్లితోపాటు పలు లంకగ్రామాల్లో వరదనీరు చేరింది. ఆకివీడు మండలంలో చినకాపవరం, ఆకివీడు, దుంపగడప, సిద్ధాపురం గ్రామాలను వరద భయం వెంటాడుతోంది. పెదపాడు, దెందులూరు మండలాల్లోని పలు గ్రామాలను వరదనీరు చుట్టుముట్టింది. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కొల్లేరులో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, వరద సహాయక చర్యలు చేపట్టారు. ఉప్పుటేరు నుంచి వరదనీరు సముద్రంలోకి నెమ్మదిగా వెళ్లడంతో కొల్లేరు లంకగ్రామాల్లోకి వరదనీరు చొచ్చుకొస్తోంది. ఉప్పుటేరులో తూడు, గుర్రపుడెక్క పెరిగిపోవడంతో వరదనీరు కిందకు వెళ్లడం లేదని చెబుతున్నారు. కొల్లేరుకు వరదనీరు మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పడంతో అక్కడి ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

గోదావరి తగ్గే.. మళ్లీ పెరిగే

గోదావరి వరద తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 46 అడుగుల వరకూ చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగింది. దీంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని గ్రామాల ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. రెండు మండలాల్లో దాదాపు 20కిపైగా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామ ప్రజలను రావికుంట పునరావాస కాలనీకి తరలించారు. వేలేరుపాడులో పలు గ్రామాల ప్రజలు కొండలపైకి వెళ్లి తలదాచుకున్నారు. అధికారులు అప్రమత్తమై అన్ని సహాయక చర్యలు చేపట్టారు. గోదావరి వరద భద్రాచలం వద్ద 27.50 అడుగులకు తగ్గింది. దీంతో అక్కడి ప్రజలు ఊపిరిపీల్చుకోగా ఆదివారం సాయంత్రానికి మళ్లీ 29.90 అడుగులకు గోదావరి పెరిగింది. దీంతో గోదావరి వరదపై అక్కడి ప్రజల్లో మళ్లీ ఆందోళన మొదలైంది. వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏజెన్సీలో వాగు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొయ్యలగూడెం మండలం కన్నాపురంలో రోడ్లపైకి నీరు చేరిన పరిస్థితి నెలకొంది. బుట్టాయగూడెం మండలంలో గుబ్బల మంగమ్మ గుడికి యాత్రికులు వెళ్లకుండా నిలుపుదల చేశారు. వాయుగుండం ప్రభావంతో మరో రెండురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అదే జరిగితే ఏజెన్సీతో పాటు జిల్లా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడనుంది.

వరిసాగుపై తీవ్ర ప్రభావం..

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదలతో వరి రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రస్తుత ఖరీఫ్‌లో రెండు జిల్లాల్లో దాదాపు నాలుగులక్షల ఎకరాల్లో వరిరైతులు సాగు చేపట్టారు. ప్రస్తుత వర్షాలకు రెండు జిల్లాలో 14 వేల ఎకరాల్లో వరద ముంపునకు గురికాగా, కొల్లేరుకు వరద నీరు పోటెత్తడంతో దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు, ఉండి నియోజకవర్గాల్లోని వరిసాగు ప్రమాదంలో పడింది. ఈ ఏడాది రెండు సార్లు వరుసగా వరదలు విరుచుకుపడడంతో వరిరైతు పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అంతా కోరుతున్నారు.

కొల్లేరుకు పెరుగుతున్న వరద

నిలిచిన కొల్లేరు పరివాహక ప్రాంత గ్రామాలకు రాకపోకలు
ఆందోళన చెందుతున్న గ్రామస్తులు

మండవల్లి : నందిగామ, పెనుమాకలంక ప్రధాన రహదారిపై నిలిచిన నీరు

ప్రజాశక్తి - మండవల్లి

కొల్లేరులోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. దీంతో రోజు రోజుకూ కొల్లేటి నీటిమట్టం పెరుగుతూనే ఉంది. శనివారం 3.3 మీటర్లుగా ఉన్న కొల్లేటి నీటిమట్టం ఆదివారం నాటికి 3.4 మీటర్లకు చేరింది. రోజుకు ఒక పాయింట్ చొప్పున పెరుగుతూనే ఉంది. మరో రెండు, మూడు రోజుల్లో పైనుంచి వరద నీరు కొల్లేరులోకి భారీగా వచ్చి చేరే అవకాశం ఉండడంతోపాటు, తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడుతుండడంతో ముంపు బాధితులు మరింత భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొల్లేరు పరివాహక ప్రాంత గ్రామాలకు రాకపోకలు పూర్తిస్థాయిలో స్తంభించిపోయి గ్రామాలకు గ్రామాలే జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. దీంతో గ్రామంలోనే పడవలపై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే కైకలూరు, ఏలూరు ప్రధాన రహదారిపై కూడా వరద నీరు సుమారు ఐదు అడుగుల మేర పొంగి ప్రవహిస్తునడంతో రాకపోకలను పూర్తిస్థాయిలో నిలుపుదల చేశారు. అంతేకాకుండా ముంపుబారిన పడిన గ్రామాల ప్రజలు నిత్యావసర సరుకులతో పాటు తాగేందుకు నీరులేక బాధితులు పిల్లా పాపలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రహదారులన్నీ జలమయం కావడంతో ఇతర గ్రామాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకునే సౌకర్యం లేకుండా పోయిందని, నిత్యావసర సరుకులతో పాటు తాగునీరు కూడా అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ముంపు గ్రామాల్లో ఎంఎల్‌ఎ కామినేని శ్రీనివాస్ పర్యటన

వరద ప్రభావంతో నీట మునిగిన ముంపు గ్రామాల ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటామని కైకలూరు ఎంఎల్‌ఎ డాక్టర్ కామినేని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మండలంలో కొల్లేరులంక గ్రామాల్లో ముంపు పరిస్థితిని ఆయన ఆదివారం పరిశీలించి బాధితులతో మాట్లాడారు. తెలిపారు వరద ప్రభావం మరింత పెరిగితే పునరావస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం పడవపై నిచ్చుమిల్లి గ్రామం వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి ఆర్‌డిఒతో కలిసి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే కొవ్వాడ లంక, పులపర్రు, నిచ్చుమిల్లి, తక్కెళ్లపాడు, అనంతపురం నాగభూషణపురం, మూలపేట, సుబ్బారావుపేట, ఉనికిలి గ్రామాల్లో పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పొంగి ప్రవహిస్తున్న ఎర్రకాలువ..

టి.నరసాపురం : మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు ఆదివారం మండలంలోని మధ్యాహ్నపువారిగూడెం - అప్పలరాజుగూడెం గ్రామాల మధ్య ఉన్న ఎర్రకాలువ వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో వాగు వద్ద ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. కాలువలో నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించారు. వాహనాలు రాకుండా కాలువకు ఇరువైపులా బారికేడ్లు, ట్రాక్టర్ ట్రక్కులు అడ్డుగా ఉంచి రోడ్డును నిర్బంధించారు. వరద ప్రవాహం ఎక్కువైతే వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని, వాగులు ఉన్న మార్గాల్లో ప్రయాణాలు చేయొద్దని ఎస్‌ఐ ఎం.జయబాబు హెచ్చరించారు.

గుబ్బల మంగమ్మ ఆలయం మూసివేత
ఎవరూ రావొద్దు : ఆర్‌డిఒ

బుట్టాయగూడెం : వరదలు, భారీ వర్షాల దృష్ట్యా మండలం కామవరం గ్రామంలోని గుబ్బల మంగమ్మ ఆలయాన్ని ఆదివారం నుంచి మూసివేస్తున్నామని, యాత్రికులు రావొద్దని జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కె.అద్దయ్య విజ్ఞప్తి చేశారు. తమ పర్యటనను వాయిదా వేసుకోవాలని తెలిపారు. భారీ వర్షాలు రెడ్ అలెర్ట్ ప్రకటించినందున ఏజెన్సీ ప్రాంతంలో అనేక వాగులు పొంగి పొర్లే అవకాశం ఉన్నందున, యాత్రికులు ఆలయానికి రావొద్దని తెలిపారు. ఆలయానికి వెళ్లే రహదారులు, రెండు ప్రధాన ద్వారాలు మూసివేశామని, ఆలయంలోకి ప్రవేశం లేదని తెలిపారు.

పొంగుతున్న బొండాడ డ్రెయిన్..

ఉండి : కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు బొండాడ డ్రెయిన్ పొంగుతోంది. వాంద్రం గ్రామానికి వచ్చేసరికి ఈ డ్రెయిన్ రహదారి అంచులు తాకుతూ ప్రవహించడంతో రోడ్డుపైకి నీళ్లు వచ్చి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందేమోనని గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

వరద బాధితులకు అండగా జిల్లా వాసులు

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

వరద బాధితులకు జిల్లా వాసులు అండగా నిలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టరేట్లో భీమవరం హాస్పటల్ యాజమాన్యం రూ.5 లక్షల చెక్కును భీమవరం హాస్పిటల్స్ ఛైర్మన్ బి.గోపాల్‌రాజు, మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణంరాజు కలెక్టర్ నాగరాణికి ఆదివారం అందజేశారు. అలాగే భీమవరం మోహన్ సర్వీసెస్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రొప్రైటర్ కె.బాలకృష్ణంరాజు కలెక్టర్‌కు అందజేశారు. విజయవాడ వరద బాధితులకు జిల్లా నుంచి వరద సాయం కొనసాగుతూనే ఉందన్నారు. వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తున్న దాతలకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా వాసులు ముందువరుసలో ఉండడం అభినందనీయమన్నారు.

కలెక్టర్‌కు చెక్కును అందిస్తున్న భీమవరం హాస్పిటల్స్ యాజమాన్యం

వలస కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

వలస కార్మికుల రక్షణకు చర్యలు చేపట్టాలని, జీవనోపధి కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ డిమాండ్ చేశారు. భీమవరం రూరల్ తోకతిప్ప గ్రామంలో ఆదివారం సిపిఎం శాఖా కార్యదర్శి బొడ్డు లక్ష్మీపతి అధ్యక్షతన శాఖా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జెఎన్‌వి గోపాలన్ హాజరై మాట్లాడారు. అనేక మంది గ్రామాల్లో పనుల్లేక జీవనోపాధి కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. పని ప్రాంతాల్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వలసలు ఎంతమంది వెళ్తున్నారనేది నమోదు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వలసలు ఎంతమంది వెళుతున్నారని నమోదు చేయాలని, వారి రక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్, తిరుమాని నాగేశ్వరరావు, పొన్నమండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జనసేనకు టిడిపి ఝలక్..!

టిడిపి గూటికి జెడ్‌పి ఛైర్మన్ భర్త గంటా ప్రసాద్
రెండు రోజుల క్రితం జనసేనలోకి వెళ్తున్నట్టు ప్రకటన
అనూహ్యంగా టిడిపిలో చేరిక
రెండు రోజుల్లో జెడ్‌పి ఛైర్మన్ పద్మశ్రీ టిడిపిలో చేరే అవకాశం
జెడ్‌పి ఛైర్మన్ పదవి జనసేన ఖాతాలో పడకుండా టిడిపి వ్యూహం


టిడిపిలో చేరిన గంటా ప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జనసేనకు జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి దక్కకుండా టిడిపి ఝలక్ ఇచ్చింది. జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించిన జిల్లా పరిషత్ ఛైర్మన్ పద్మశ్రీ దంపతులను అనూహ్యంగా టిడిపి తమవైపు తిప్పుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ పద్మశ్రీ భర్త గంటా ప్రసాద్ ఆదివారం టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు సమక్షంలో విశాఖపట్నంలో గంటా ప్రసాద్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గంటా ప్రసాద్ టిడిపిలో చేరడం చర్చనీయాంశంగా మారింది. రెండు రోజుల క్రితం జెడ్‌పి ఛైర్మన్ పద్మశ్రీ ఆమె భర్త గంటా ప్రసాద్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తాము జనసేనలో చేరబోతున్నట్లు ప్రకటించారు. రెండు రోజుల్లో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరుతున్నట్లు చెప్పుకొచ్చారు. టిడిపిలో చేరడానికి ప్రయత్నాలు చేసినప్పటికీ దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ అడ్డుకట్ట వేయడంతో జెడ్‌పి ఛైర్మన్ దంపతులు జనసేనలో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఇంతలో ఏం జరిగిందో ఏమో గంటా ప్రసాద్ టిడిపిలో చేరిపోయారు. జెడ్‌పి ఛైర్మన్ పద్మశ్రీ రెండు, మూడు రోజుల్లో చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరనున్నట్లు సమాచారం. 2021లో జరిగిన ఉమ్మడి జిల్లా పరిషత్ ఎన్నికల్లో 48 జెడ్‌పిటిసి స్థానాలు గాను 46 స్థానాలను వైసిపి కైవసం చేసుకుని జిల్లా పరిషత్ ఛైర్మన్ స్థానాన్ని దక్కించుకుంది. కవురు శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా అప్పట్లో ఎన్నికయ్యారు. 2023లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో కవురు శ్రీనివాస్ ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. దీంతో జెడ్‌పి ఛైర్మన్ పదవి ఖాళీ ఏర్పడింది. తర్జనభజన అనంతరం పెదపాడు జెడ్‌పిటిసి గంటా పద్మశ్రీకి జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠం దక్కింది. మే 13న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఘోర ఓటమి చవిచూసింది. దీంతో జిల్లా రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగాలంటే టిడిపిలో చేరాలని గంటా పద్మశ్రీ దంపతులు ఆలోచన చేశారు. అయితే చింతమనేని ప్రభాకర్ అడ్డుపడడంతో వాళ్లకు చుక్క ఎదురైంది. దీంతో జనసేనలోకి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. పద్మశ్రీ దంపతులు జనసేనలో చేరితే ఛైర్మన్ పదవి నుంచి తొలగించడం కష్టతరంగా మారనుంది. ఒకవేళ కాదని చేస్తే జనసేనకు, టిడిపి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనే పరిస్థితి జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి జనసేనకు ఇస్తే ఉమ్మడి జిల్లాలో టిడిపికి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాకుండా జిల్లాలో జనసేన మరింత బలపడే అవకాశం ఉంది. అది గ్రహించిన టిడిపి, జనసేనకు జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి అప్పగించడం ఏ మాత్రమూ మంచిది కాదని పునరాలోచనలో పడింది. వెంటనే రంగంలో దిగిన టిడిపి నాయకులు చింతమనేనిని బుజ్జగించి గంటా పద్మశ్రీ దంపతులను టిడిపిలో చేరే విధంగా పావులు కదిపారు. గంటా ప్రసాద్ ముందుగా టిడిపిలో చేరగా, జెడ్‌పి ఛైర్మన్ పద్మశ్రీ రెండు, మూడు రోజుల్లో చేరేందుకు ప్రణాళికలు రచించుకున్నారు. జరిగిన పరిణామాలతో జనసేన నాయకులు డైలమాలో పడిన పరిస్థితి నెలకొంది.

వీడని వర్షం.. స్తంభించిన జన జీవనం

మొగల్తూరు : గొల్లగూడెంలో రహదారిపై నిలిచిన నీరు

ఆచంట: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఏకదాటిగా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు రోడ్లు, డ్రెయినేజీల సౌకర్యాలు లేక కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలో దాదాపు అన్ని కాలనీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వర్షం వస్తే దారి తిన్నగా లేకపోవడంతో వారు పడే అవస్థలు వర్ణనాతీతం. దశాబ్దాల కాలం నుంచి కాలనీవాసులు రహదారులు, డ్రెయినేజీలు నిర్మించాలని కోరుతున్నా పట్టించుకునే నాథుడే లేడని వారు వాపోతున్నారు. కొద్దిపాటి వర్షానికి కాలనీలు జలమలమవుతున్నాయి. దీంతో రహదారులపై రోజుల తరబడి మురుగునీరు నిలిచిపోతుంది. దీంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పెనుమంట్ర : ఆదివారం తెల్లవారు జామున మొదలైన వర్షం రోజంతా వదలకుండా కురవడం వల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దైనందిన కార్యక్రమాలకు ఆటంకం కలిగింది. పొలాల్లో కలుపు తీసే పనిని మహిళా కార్మికులు తడుస్తూనే చేయడం అనేక చోట్ల కనిపించింది. డైలీ వ్యాపారాలు చేసి కడుపు నింపుకొనే చిరు వర్తకులు తమ సైకిళ్లు, తోపుడు బండ్లు బయటకు తేలేక అవస్థలు పడ్డారు. ఒకవైపు గోదావరిలో వరద తీవ్రంగా ఉండడం వల్ల మండలంలో ప్రవహించే డ్రెయిన్లు భయపెడుతున్నాయి.

పాలకొల్లు : పాలకొల్లులో ఆదివారం ఎడతెరిపి లేకుండా తేలికపాటి వర్షం పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ప్రజాజీవనంకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. రోడ్లు బురదమయం అయ్యాయి. సాయంత్రం వర్ష తీవ్రత కొంత తగ్గింది. వర్షంతో వినాయక మండపాలు తడిచి ముద్దయ్యాయి. మండపాల వద్ద యాత్రికుల రద్దీ తగ్గింది. మహిళలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

మొగల్తూరు : ఆదివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండలంలోని గ్రామాల్లో పలు రహదారులు దెబ్బతిన్నాయి. కురిసిన వర్షానికి రహదారిపై ఏర్పడిన గుంతలలో నీరు నిలిచిపోయి మడుగులను తలపిస్తున్నాయి. మొగల్తూరు-వెంప, వారతిప్ప-వెంప, మొగల్తూరు-సేరేపాలెం తదితర రహదారులపై నీరు నిలిచి ఉండడంతో ప్రజలు, వాహనచోదకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మొగల్తూరు, రామన్నపాలెం, సిరిపాలెం గ్రామాల్లోని వరినట్లు నీట మునిగాయి.

సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా : ఎంఎల్‌ఎ

తాడేపల్లిగూడెం: ప్రయివేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి సిఎం చంద్రబాబు నాయుడుతో పాటు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం శశి కళాశాల ఆడిటోరియంలో ఆదివారం జరిగిన అపుస్మ జిల్లా జనరల్ బాడీ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గడిచిన ఐదేళ్లలో ప్రయివేటు పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా వైసిపి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. ఆర్‌టిసి బస్సులు తిరగని చోట కూడా స్కూల్ బస్సులు తిరుగుతున్నాయని, అలాంటి స్కూలు బస్సులపై 300 శాతం టాక్స్ విధించిన ఘనత జగన్‌కే చెల్లుతుందన్నారు. ఈ సమస్యలన్నీ క్షేత్రస్థాయిలో తనకు తెలుసని, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రయివేటు పాఠశాలలు అనగానే పెద్ద పెద్ద సంస్థలను దృష్టిలో పెట్టుకొని, చిన్న పాఠశాలలను కూడా వారి జాబితాలో చేర్చి ఒకే విధమైన విధానాలను అమలు చేయడం కూడా సరికాదన్నారు. ఉన్నత విద్య చదువుకుని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు చిన్న చిన్న పాఠశాలలను ఏర్పాటు చేసుకొని, జీవనం కొనసాగిస్తున్నారని, అలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. అపుస్మ నాయకులు చెప్పిన సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. తణుకు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు, అపుస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ పాల్గొన్నారు.

ముంపు ప్రాంత వాసులను ఆదుకోండి : సిపిఎం

ఆకివీడు: సమతానగర్ చెంచుల కాలనీ(సుందరయ్యకాలనీ) మొత్తం మునిగిపోయిందని, ఈ సమస్య ఎప్పటికి తీరుతుందని సిపిఎం మండల కార్యదర్శి కె.తవిటి నాయుడు ప్రశ్నించారు. నీట మునిగిన కాలనీలో సిపిఎం నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ జీవిస్తున్న ప్రజలు అందురూ ఎక్కువ శాతం చెంచులు సరైన ఆర్థిక పరిస్థితి లేనివారన్నారు. చిన్నకాపవరం డ్రెయినేజీ ఎప్పటికప్పుడు పొంగడం, ఉప్పుటేరు వద్ద రైల్వే బ్రిడ్జి దగ్గర నీటి ప్రవాహం ఆగిపోవడంతో కాలనీ మొత్తం మునిగిపోతుందన్నారు. ప్రభుత్వాలు మారినా ఈ కాలనీకి మాత్రం అభివృద్ధి శూన్యమని తెలిపారు. వరదల సమయంలో ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలించడం తప్ప గండిపడుతున్న గట్టును మాత్రం ఎత్తు చేయరా అని ప్రశ్నించారు. ముందుగా ప్రజలకు ఉపసమనం కలిగించాలని, అందుకుగాను మొనకకు గుర్రైన అందరికీ నిత్యవసరాల సరుకులు, బియ్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి రాంబాబు, బివి.వర్మ, గేదెల ధనుష్, బత్తిలి అప్పారావు, వాసంశెట్టి సత్యవతి, ఆవుల పెద్దులు పర్యటనలో పాల్గొన్నారు.

నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం' రద్దు

భీమవరం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని సోమవారం జరగవలసిన మీ కోసం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. డివిజన్, మండల కేంద్రాల్లో కూడా మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

పంట కాలువలపై ఆక్రమణలు తొలగించాలి

కాళ్ల: పెదఅమిరం గ్రామంలో పెదఅమిరం, నారాయణ కోడు పంట కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. కొందరు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడి అక్రమంగా నిర్మాణాలు సాగిస్తున్నారు. దీంతో కాలువలో పూడికతీసేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. పొలాలకు నీరు బయటకు వెళ్లే దారిలేదు. అక్రమ కట్టడాల వల్ల కాలువలోని చెత్తను పూర్తిగా తొలగించే వీలులేని పరిస్థితి నెలకొంది. ప్రధాన కాలువలకు ఉన్న ఆక్రమణల వల్ల నడిచేందుకు కూడా వీలులేకుండా పోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై రైతులు, గ్రామస్తులు ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణరాజుకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు పంట కాలువలను పరిశీలించారు. ఈ ఆక్రమణల కారణంగా కాలువలలోకి వ్యర్థాలు చేరి నీరు కలుషితం అవుతుంది. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న ఈ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

గోదావరి పరిశీలన


గోదావరిని పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు గోపాలన్

ప్రజాశక్తి - ఆచంట

గత కొద్దిరోజులుగా వశిష్ట గోదావరి వరద దోబూచులాడుతుంది. పెరుగుతూ, తగ్గుతూ ఇటు అధికార యంత్రాంగాన్ని, అటు లంక గ్రామాల ప్రజలను కలవరపెడుతుంది. గత నాలుగు రోజులుగా గోదావరి పెరిగినట్లే పెరిగి నిలకడ స్థాయికి చేరుకుంది. దీంతో లంక గ్రామాల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం భీమలాపురం పుష్కర ఘాటు వద్ద 24 గంటల్లో 2 అడుగుల మేర తగ్గుముఖం పట్టిన వశిష్ట గోదావరి ఉధృతి తగ్గలేదు. ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో వశిష్ట గోదావరి పోటెత్తి ప్రవహిస్తుంది. దీంతో స్థిరంగా నీటిమట్టం కొనసాగుతుంది. ఏటిగుట్టలను ప్రభుత్వం తక్షణమే ఆధునికీకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం భీమలాపురంలో గోదావరి ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఏటిగట్లు పలుచోట్ల తూట్లు పడడంతో ప్రభుత్వం స్పందించి ఏటిగట్లను ఆధునీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. సముద్రంలో అల్పపీడన ప్రభావంతో గోదావరికి వరద, ఎడతెరిపిలేని వర్షం ఇలా ప్రకృతి మత్స్యకారులపై పగ పట్టిందని అయోధ్య లంక గ్రామానికి చెందిన మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేట సాగించే అవకాశం ఇవ్వకుండా పొట్ట కొట్టిందని వాపోతున్నారు. ప్రకృతి విపత్తు కారణంగా బోట్లను తీరానికి తీసుకువచ్చామన్నారు. వరద కారణంగా గోదావరిలో చెక్కల నావల్లపై సాగించే సంప్రదాయ వేటకు కూడా బ్రేక్ పడిందన్నారు. సుమారు వారంరోజుల పాటు పనులు లేక పస్తులు ఉండవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎక్కువగా చేపలు దొరికే సీజన్ అని, అయితే వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని నిషేధాజ్ఞలు జారీ చేశారన్నారు.

భయపడాల్సిన అవసరం లేదు

ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - ఆకివీడు

ఉప్పుటేరు నీటిమట్టం పెరిగినప్పటికీ ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఆమేరకు ప్రవాహ వేగం పెరిగే పరిస్థితి తీసుకొచ్చామని ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు చెప్పారు. ఆదివారం సాయంకాలం ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు, కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాసులు ఉప్పుటేరులో నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఎంఎల్ఎ ట్రిపుల్ ఆర్ మాట్లాడుతూ బుడమేరు ప్రవాహం కారణంగా ఉప్పుటేరులో నీటి ప్రవాహం పెరిగిందన్నారు. ఆ ప్రవాహాన్ని తట్టుకునే విధంగా ఉప్పుటేరులో పేరుకుపోయిన కిక్కిస కర్ర, గుర్రపుడెక్క తొలగించే పనులు చాలా చురుకుగా సాగుతున్నాయని అన్నారు. వాటి తొలగింపుకు ప్రయోగాత్మకంగా ప్రో క్లీనర్‌ను ఉప్పుటేరులో దింపి పని ప్రారంభించామన్నారు. అయితే అది ఆశించిన మంచి ఫలితమే వచ్చిందన్నారు. మరోక ప్రోక్లీనర్‌ను కూడా వెంటనే దింపి మరింత చురుకుగా ప్రవాహ అడ్డంకులు తొలగించే పని చేస్తామన్నారు. గత పది రోజుల నుంచి గుర్రపు డెక్క తొలగింపు చేపట్టిన పనులు ప్రస్తుతం ఉపయోగపడ్డాయన్నారు. ప్రస్తుతం ఉండి నియోజకవర్గానికి సమస్య గట్టెక్కినట్టేనని చెప్పారు. అయితే కైకలూరు నియోజకవర్గంలో దిగువ గ్రామాలు మనకకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల మరిన్ని రక్షణ చర్యలు చేపడతామన్నారు.

ఆక్రమణలు తొలగించండి: చినకాపవరం డ్రెయిన్‌లో నీటిపారుదల పరిస్థితిని సిద్దాపురం మార్గంలో వంతెన పైనుంచి ఇద్దరు ఎంఎల్‌ఎలు పరిశీలించారు. ఆ స్థితిలో పుచ్చల దిబ్బ వాసులు కొందరు తమ ఇల్లు నీటిలో మునిగిపోయాయి అంటూ ఎంఎల్ఎ వద్ద వాపోయారు. ఆ పరిస్థితిపై తెలుసుకున్న ఎంఎల్ఎ అందుకు అక్కడ ఆక్రమణలే కారణమంటూ వెంటనే ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ కృష్ణమోహన్ ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి చిన్నమిల్లిపాడు సిద్దాపురం కొల్లేరు గ్రామాల పరిశీలనకు వెళ్లారు.

బియ్యం గింజపై వినాయకుడి ప్రతిమ

నరసాపురం: నరసాపురం పట్టణం రుస్తుంబాదకు చెందిన మైక్రో ఆర్టిస్ట్, చిత్రకారుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కొప్పినీడి విజయ మోహన్ తన ప్రతిభ చూపించారు. వినాయక చవితి సందర్భంగా ఒకే ఒక్క బియ్యపు గింజపై ఎటువంటి సూక్ష్మదర్శినిని ఉపయోగించకుండా గంట వ్యవధిలో వినాయక ప్రతిమను తయారు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మోహన్‌ను పలువురు అభినందించారు. ఈ ప్రతిమను పలువురు ఆసక్తిగా తిలకించారు.

వినాయక చవితి వేడుకల్లో ఎంఎల్ఎ నాయకర్

నరసాపురం: నరసాపురం జనసేన కార్యాలయంలో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో వినాయక చవితి మండపాలను ఎంఎల్ఎ సందర్శించారు.

ఆచంట: వినాయక చవితి వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పలు గ్రామాల్లో స్వామివారి నిమజ్జోత్సవాల వేడుక జరిపారు. మండలంలో ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడూరు, కరుగోరుమిల్లి, కందరవల్లి, భీమలాపురం, వల్లూరు, అయోధ్యలంక, పెనుమంచిలి, ఆచంట వేమవరం, శేషమ్మ చెరువు గ్రామాల్లో, వశిష్ట గోదావరిలో స్వామివారి ప్రతిమలను నిమజ్జనం చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామస్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, టిడిపి కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దొడ్డనపూడిలో అన్నసమారాధన

కాళ్ల: కాళ్లకూరు, దొడ్డనపూడి గ్రామాల్లో వరసిద్ది వినాయక వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. దాతలు, యాత్రికులతో అన్నసమారాధన నిర్వహించారు. గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు, కమిటీ సభ్యులు, పెద్దలు, యువత పాల్గొన్నారు.

'రాజ్యాంగానికి తూట్లు పొడిస్తే ఊరుకోం'

గణపవరం: రాజ్యాంగాన్ని తూట్లు పొడిస్తే చూస్తూ ఊరుకోమని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిపల్లి మంగరాజు హెచ్చరించారు. ఆదివారం వెంకటరాజపురంలో జరిగిన మాలమహానాడు సమావేశానికి మంగరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాగాన్ని తూట్లు పొడిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్ల వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. 2004లో తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ధర్మాసనం 2024 ఆగస్టు 1వ తేదీన ఆరుగురుతో ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చునని చెబితే వారిలో ఒకరైన దివేది తీర్పును వ్యతిరేకించారని అన్నారు. ఈ తీర్పు వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని తెలిపారు. మందకృష్ణ మాలలను దోపిడీదారులుగా, దొంగలు, మనువాదులుగా మాట్లాడడాన్ని ఖండించారు. మాలలు అంబేద్కర్‌కి నిజమైన వారసులని తెలిపారు. ఈనెల 11న ఢిల్లీలో, ఉత్తరాదిలో ఎస్‌సి, ఎస్‌టి సంఘాలన్నీ రిజర్వేషన్ల వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసనలు చేస్తామని చెప్పారు. ఎపి, తెలంగాణలో కూడా నిరసనలు వ్యక్తం చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సిఎహెచ్.జైపాల్, ప్రేమకుమార్, అబ్రహం, అచ్చిబాబు, ఏసురత్నం, శ్రీనివాస్, రాంపండు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

తాడేపల్లిగూడెం: శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 2023-24 సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తిచేసుకుని డిగ్రీ పొందడానికి అర్హులైన బిటెక్, ఎంబిఎ, ఎంటెక్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆదివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటి, తిరుచిరాపల్లి డైరెక్టర్ డాక్టర్ ఎన్‌విఎస్.నరసింహ శర్మ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులుగా మీరు సాధించిన డిగ్రీ కేవలం మీ ఉపాధికి మాత్రమే పనికి వచ్చేదిగా కాకుండా దేశానికి పనికి వచ్చేదిగా ఉండాలని, అప్పుడే మన దేశం జరుపుకుంటున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, ఆత్మ నిర్భర్ భారత్ లాంటివి సఫలం అవుతాయన్నారు. మన దేశంలో అధికంగా వున్న యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. కళాశాల ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన సిఎస్‌ఇ విద్యార్థిని పండా శ్రీపావనికి బంగారు పతకం, ప్రశంసా పత్రంను అందజేశారు. కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కోట్ల వెంకట రామకృష్ణ రావు, కోశాధికారి బాల కాశయ్య పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధికి విరాళం

తణుకు: విజయవాడ వరద బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ కొనియాడారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎపి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు నియోజకవర్గంలో పలు గ్రామాల దాతల నుంచి చెక్కుల రూపంలో ఎంఎల్ఎ రాధాకృష్ణ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వరద బాధితులకు అండగా నిలవడం చాలా అవసరమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పది రోజులుగా నిద్రాహారాలు మాని రాత్రి, పగలు కూడా వరద బాధితులకు అండగా నిలబడ్డారన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు దాతలు ముందుకు వచ్చి అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ముళ్లపూడి మృత్యుంజయప్రసాద్ రూ.2 లక్షలు, వై.నారాయణరావు రూ.లక్ష, డాక్టర్ కోసూరు సత్యనారాయణరాజు రూ.50 వేలు, అత్తిలి లయన్స్ క్లబ్ వారు రూ.25 వేలు, దాసం బాబ్జి రూ.10 వేలు అందజేశారన్నారు. ఈ సందర్భంగా వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, జహంగీర్ బాషా పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య సేవలు

తణుకు : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించు ఇంటింటికీ వైద్యంలో భాగంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్, డాక్టర్ సుంకవల్లి నీలుమహేంద్రలు కె.సావరం, దువ్వ ప్రాంతాల్లో పర్యటించి ఐదుగురు వృద్ధులకు ఉచిత వైద్యసేవలు అందజేశారు. సంఘ సభ్యులు దాట్ల రామరాజు ఆర్థిక సహకారంతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి అర్జి భాస్కరరావు, సభ్యులు గిరిజాల నాగేశ్వరరావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విషసర్పాలు కలకలం

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం ఎల్లగ్రహారం టిడ్కో గృహాల సముదాయాల వద్ద గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు, విపరీతంగా పెరిగిపోయిన మొక్కల దాటికి ఇళ్లలోకి పాములు వస్తున్నాయని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్న పిల్లలతో భయపడుతూ బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని టిడ్కో అపార్ట్మెంట్ వాసులు భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వీధిలైట్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది వెంటనే స్పందించి, సమస్యలను పట్టించుకని చెత్తను తొలగించాలని వారు కోరుతున్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఆర్ఎస్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ఆచంట

ఆర్ఎస్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు రుద్రరాజు సత్య నారాయణరాజు(ఆర్ఎన్) లాంటి మహాయోధున్ని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఆయన లేని లోటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం సీనియర్ నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణలు అన్నారు. ఆదివారం ఆచంట కచేరి సెంటర్లో ఆర్ఎస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో ఇరువురు మాట్లాడుతూ ప్రజల కోసం కష్టపడే వ్యక్తి ఆర్ఎస్, అటువంటి వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి అన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతానికి, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ శ్రేణులు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్‌విఎన్.శర్మ, పి.మోహన్ రావు, కుసుమే జయరాజు, నేతలు చదలవాడ చంటిబాబు, ఉన్నమట్ల దుర్గాప్రసాద్, లింగయ్య, ప్రసాద్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిపిఎం సానుభూతిపరుడు రామకృష్ణ మృతి

ప్రజాశక్తి - గణపవరం



రామకృష్ణ(ఫైల్ ఫొటో)

మండలంలోని కేశవరం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరడు దొంగ రామకృష్ణ(73) శుక్రవారం రాత్రి గుండెపోటుతో తణుకులోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో మృతి చెందినట్లు పార్టీ మండల నాయకులు నరాల శెట్టి రామకృష్ణ శనివారం తెలిపారు. రామకృష్ణ కేశవరం ఏరియాలో 1984లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసి, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. అంతేకాకుండా 1986లో వచ్చిన వరదలలో ప్రభుత్వం అందించిన బియ్యం, పాలు, ప్రజలకు సక్రమంగా అందేవిధంగా ఎనలేని కృషిచేసినట్లు తెలిపారు. కలకత్తాలో జరిగిన పార్టీ 12వ మహాసభకి రాష్ట్ర ప్రతినిధిగా హాజరైయ్యారు. రామకృష్ణ మృతి విషయం తెలియగానే పార్టీ మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి, నాయకులు పి.గోవిందు, దండు రామలింగరాజు, ఎం.పెంటారావు, ఎస్.సంజీవిరావు, చిన్నం చిననాగేశ్వరావు, గుత్తుల శ్రీను మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి తమ ప్రాగాడ సంతాపాన్ని తెలిపారు. మృతిచెందిన రామకృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

డాక్టర్ సబిత ఉమెన్స్ జూనియర్ కళాశాల వారు ప్రదానం చేసే డాక్టర్ సర్వేపల్లి అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమాన్ని డాక్టర్ సబిత జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ సిహెచ్.సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఉల్లంపర్రులో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిన్నూరులో పనిచేస్తున్న చెల్లుబోయిన శివజ్యోతి, మట్లపాలెం స్కూల్‌లో పనిచేస్తున్న ఎంవి.గణేష్, జిల్లాపరిషత్ హైస్కూల్ లంకలకోడేరులో పనిచేస్తున్న ఉన్నమట్ల చిన్నయ్యకు డాక్టర్ సర్వేపల్లి అవార్డును డాక్టర్ సిహెచ్.సత్యనారాయణ మూర్తి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత అధ్యాపకులు పెనుగొండ ఎస్‌వికెపి, డాక్టర్ కెఎస్.రాజు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.తమ్మయ్య హాజరయ్యారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ఎస్.వసంతలక్ష్మి, మాంటిస్సోరిస్ స్కూల్ సెక్రటరీ, కరెస్పాండెంట్ ఎం.రాంప్రసాద్, మండల విద్యాశాఖాధికారి గుమ్మల వీరాస్వామి, విశ్రాంత ఉపాధ్యాయులు వంగా నరసింహమూర్తి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విజయవాడ ముంపు ప్రాంతాలలో గత ఐదు రోజులుగా డైమండ్స్ లయన్స్ క్లబ్ సేవలు అందచేయడం అభినందనీయమని జిల్లా గవర్నర్ లయన్స్ కాకరాల వేణుబాబు అన్నారు. జిఎంఎ లయన్స్ టీం లీడర్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం అగ్నిమాపక అధికారి గణేష్న వెంకట రామారావు సహకారంతో రెండు టీంలుగా మారుమూల ప్రాంతాల వరద బాధితులకు విందు, వాహనాలలో పాలు, బిస్కెట్స్, వాటర్, హెల్త్ డ్రింక్స్, బెడ్ షీట్స్ అందించారు. తాడేపల్లిగూడెం ఫైర్ ఆఫీసర్ గణేష్న వెంకట రామారావు సహకారంతో సహాయ సేవలు మారుమూల ప్రాంతాలలో అందించారు. 2 వాహనాలలో డైమండ్స్ టీంని గవర్నర్ వేణుబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పేరిచర్ల మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ అధికారుల స్పందన అద్భుతమని, ప్రతి ఇంటికి సాయం అందేలా సహకారం చేశారని ఫైర్ పోలీస్, రెవెన్యూతో పాటు ప్రభుత్వాధికారులకు అండగా స్వచ్ఛంద సంస్థలు సహకారం అందిస్తున్నాయని అన్నారు. అగ్నిమాపక అధికారి జి.రామారావు మాట్లాడుతూ బాధితులకు సహకారం అందించిన డైమండ్స్ లయన్స్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ చెన్నారెడ్డి సతీష్, లయన్స్ ఆకుల సతీష్, లయన్స్ నార్ని వెంకటకృష్ణా రావు, చిన్ని మునగాల జితేంద్ర, లయన్స్ డాక్టర్ గురుస్వామి, లయన్స్ పేరిచర్ల వీరభద్రరాజు, ఆకుల సుబ్బు పాల్గొన్నారు.

సత్యవతమ్మ సేవలు ఎనలేనివి

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎంఎల్ఎ అంజిబాబు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

గతించిన వారి పేరిట కుటుంబ సభ్యులు సేవా దాతృత్వ కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఆదివారం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు తల్లి కీర్తిశేషులు కంతేటి సత్యవతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పేద మహిళలకు కుట్టు మిషన్లు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) చేతుల మీదుగా అందించి మాట్లాడారు. సత్యవతమ్మ జీవించి ఉన్నంత వరకు అన్నదానం, ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే వారని, వారి కుటుంబ సభ్యులు వారి పేరిట సేవా కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. ఎంఎల్ఎ అంజిబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారధి, మల్లినిడి తిరుమలరావు, ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజులు సత్యవతమ్మ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, సరిపిడకల రామారావు, కుక్కల బాల, వేంద్ర వెంకటస్వామి పాల్గొన్నారు.

అశ్లీల నృత్యాల నిర్వాహకులపై కేసు

ఉండి : అశ్లీల నృత్యాలు నిర్వహించిన వారిపై ఉండి పోలీస్ స్టేషన్‌లో గ్రామ రెవెన్యూ అధికారి ఎస్.దాసు ఫిర్యాదుపై ఎస్ఐ మహమ్మద్ నశీరుల్లా కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఆయన తెలిపారు. ఉండి మండలం పెదపుల్లేరు గ్రామ శివారులోని శ్మశాన వాటిక దగ్గర్లోని ఖాళీ స్థలంలో ఆగష్టు 15న వారాల పండుగను పురస్కరించుకుని ఆరోజు రాత్రి 11 గంటల సమయంలో కొంతమంది ఇద్దరు హిజ్రాలతో అశ్లీల నృత్యాలు చేయగా వాటిని కొందరు వీడియో తీసి వైరల్ చేయగా, శనివారం రాత్రి విఆర్ఓ ఎస్.దాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ వీడియోలో ఉన్న ఎనిమిది మంది వ్యక్తులను, ఇద్దరు హిజ్రాలను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నశీరుల్లా తెలిపారు.

17 మందిపై కేసు నమోదు

తణుకు రూరల్ : వినాయక చవితి ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే సంబంధిత ఉత్సవ కమిటీపై కఠిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లిగూడెం డిఎస్‌పి డిఎస్ఆర్‌విఎస్ఎన్ మూర్తి హెచ్చరించారు. తణుకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయాపాలెం, తణుకు మండలం వేల్పూరు గ్రామంలో అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులతో పాటు మహిళలు, హిజ్రాలపై కేసులు నమోదు చేసామన్నారు. ఈ రెండు చోట్ల 17 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడే నిర్వహణ, మైక్ లైటింగ్, మున్సిపల్, ఫైర్, విద్యుత్ శాఖల నుంచి అనుమతులు తీసుకునేలా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని వాటి నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని, నిబంధనలకు లోబడి ఉత్సవాలు, ఊరేగింపులు చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ

ఉండి : వినాయక చవితిని పురస్కరించుకుని నిమజ్జనం సమయంలో డిజె సౌండ్ బాక్సులు పెట్టి ఊరేగించిన, అసభ్యనృత్యాలు చేయించిన నిర్వాహకులపై కఠినచర్యలు తప్పవని ఉండి ఎస్ఐ మహమ్మద్ నశీరుల్లా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో అసభ్యకర నృత్యాలు చేయించినా, మత్తు పదార్థాలు సేవించి గొడవలకు ప్రేరేపించినా అటువంటి వ్యక్తులపైన, ఆ ఊరేగింపుకు సంబంధించిన కమిటీపైనా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

జాతీయస్థాయి విలువిద్యలో శ్రీదత్త ప్రతిభ

పాలకొల్లు రూరల్ : మండలంలోని ఉల్లంపర్రు గ్రామానికి చెందిన ఎస్ఎస్ శ్రీదత్త జాతీయస్థాయి విలువిద్యలో తన ప్రతిభను కనబరిచారు. 2024కు సంబంధించి అండర్-17 విభాగంలో విలువిద్యలో జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ప్రస్తుతం రాజమహేంద్రవరం సెయింట్ ఆన్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న శ్రీదత్తకు తాతగారైన కశెట్టి వెంకటేశ్వరరావు పెనుమదం హై స్కూల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. శ్రీదత్తకు ఉల్లంపర్రు గ్రామస్తులు ఎంపిడిఒ కార్యాలయం ఎఒ కొర్ర గోవిందరాజులు, కెవివి.సత్యనారాయణ, కశెట్టి రవిశంకర్ శ్రీదత్తకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహారాజశ్రీ 1వ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), తణుకు

I.A. No. 869/2022 in I.A. No. 72/2018 in O.S. No. 631/2004

Between:

పిటిషనరు: మామిడిశెట్టి వెంకటరమణ

మరియు

రెస్పాండెంట్లు: కవురు సత్యనారాయణ మరియు వగైరా

ప్రకటన

7వ రెస్పాండెంటు: గుబ్బల హరిబాబు, S/o. లేటు వీరభద్రరావు, 35 సం॥లు, R/o.డాక్టరు 1వ వార్డు, మెయిన్‌రోడ్డు, మసీదు దగ్గర, వీరవాసరం.

8వ రెస్పాండెంటు: గుబ్బల చంటి, S/o. లేటు వీరభద్రరావు, 35 సం॥లు, 1వ వార్డు, ప్రైవేటు స్కూలు, మసీదు దగ్గర, వీరవాసరం.

పై నెంబరు గ్రంథములో శ్రీ కోర్టు వారు నోటీసులు ఎన్నిసార్లు పంపించినప్పటికి తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, **ది. 10-09-2024 సం॥న ఉదయం 10.30 ని॥లకు** వాయిదా అయివున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల పరోక్షము గావింపబడుదురు.

N.V.S.S.P.RAMA MOHAN
N.V.S.RAMANUJUM
Advocates, Tanuku
Cell: 9848369653

తణుకు
05-09-2024

నోటీసు

మహారాజశ్రీ స్పెషల్ ఆఫీసర్ టెనెన్సీ - కం - ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి - జుడిషియల్ మేజిస్ట్రేట్ మొదటి తరగతి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ATC 01/2022

Between:

ఆకుల శ్రీనివాసరావు ...**పిటిషనర్**

Vs

గునిశెట్టి రాజ్యలక్ష్మి @ లక్ష్మి కనకదుర్గ & 2 వగైరా -**రెస్పాండెంట్స్**

To.

R-2: గునిశెట్టి దివ్య రాణి, తండ్రి రాజకుమార్, 25వ వార్డు, డోర్ నెం. 52-04-1/3. సోమేశ్వర అగ్రహారం, పాలకొల్లు PJCJC.

పై నెంబర్ కేసులో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసు పంపించినప్పటికి తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నందున. సదరు విషయమై వాయిదా **ది 24-09-2024 తేదిన ఉదయం 10-30 ని॥** లగయితూ మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీకు అభ్యంతరములు ఉన్నయెడల తెలియజేసుకోనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియపంచడమైనది.

శ్రీ కోర్టు వారి ఆదేశముల మేరకు వాయిదా తేది 24-09-2024

పాలకొల్లు,
06-09-2024

యిళ్ళ శివ సాంబమూర్తి
అడ్వకేట్, పాలకొల్లు

నోటీసు

మహారాజశ్రీ స్పెషల్ ఆఫీసర్ టెనెన్సీ - కం - ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి - జుడిషియల్ మేజిస్ట్రేట్ మొదటి తరగతి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. No. 293/2022 in ATC 01/2022

Between:

ఆకుల శ్రీనివాసరావు ...**పిటిషనర్/ పిటిషనర్**

Vs

గునిశెట్టి రాజ్యలక్ష్మి @ లక్ష్మి కనకదుర్గ & 2 వగైరా ...**రెస్పాండెంట్/ రెస్పాండెంట్**

To:

రెస్పాండెంట్: R-2: గునిశెట్టి దివ్య రాణి, తండ్రి రాజకుమార్, 25వ వార్డు, డోర్ నెం. 52-04-1/3. సోమేశ్వర అగ్రహారం, పాలకొల్లు PJCJC.

పై నెంబర్ కేసులో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసు పంపించినప్పటికి తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నందున. సదరు విషయమై వాయిదా **ది 24-09-2024 తేదిన ఉదయం 10-30 ని.** లగయితూ మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీకు అభ్యంతరములు ఉన్నయెడల తెలియజేసుకోనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశముల మేరకు వాయిదా తేది 24-09-2024)

పాలకొల్లు,
06-09-2024

యిళ్ళ శివ సాంబమూర్తి,
అడ్వకేట్, పాలకొల్లు

IN THE COURT OF THE M.A.C.T. CUM DIST. JUDGE AT :: MAHABUBNAGAR

O.P.No. 161 of 2023

Between:-

Md.Sardar @ Gajula Sardar ...Petitioner

AND

G.Venkateshwarlu and others ...Respondents

To,

Himavara Rao, S/o. Vara Prasad, aged major, Occ: Owner of the Motor cycle bearing No.AP-37-AN-7831, R/o. H.No. 2-85/4, Nehru Nagar, Bhimavaram, West Godavari District, A.P., ...Respondent No.2

NOTICE

Take notice of the fact that in the above O.P filed for compensation U/s. 166 M.V.Act, 1988 against you and two others and it is posted on 20-09-2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble court on 20-09-2024 at 10.30 AM, the case will be decided as expate against you.

//By order of the court//

B.HANMANTHU B.A.LL.B.,
ADVOCATE,
#1-7-57/3/A/2, Near Old Bus Stand,
Monappagutta, Mahabubnagar.
Cell No. 9701261226

వేలం ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No 56/2017 in O.S. No. 29/2012

Between:

నెక్కంటి వీర వెంకట సత్యప్రసాద్ మరియు అదర్స్ ...***D.H.R***

AND

తోరం రాజేశ్వరి మరియు అదర్స్ ...***J.D.Rs***

పై నెంబరు E.P లో J.D.Rs యొక్క ఈ దిగువ షెడ్యుల్ దాఖలా ఆస్థిని పై నెంబర్ దావా డిక్రీ బాకీని వసూలు నిమిత్తమై పైన చెప్పబడిన కోర్టు నందు **ది. 27-09-2024 సం॥ తేదిన ఉదయం గం॥ 10.30 ని॥లకు** వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున ఆసక్తి గలవారు సదరు వేలం పాట నందు పాల్గొని సదరు ఆస్థిని వేలం పాటలో పాడుకొనవచ్చును.

వేలం ఆస్తి షెడ్యూలు

పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట సబ్-రిజిస్టరిలో చేరిన, ఆచంట గ్రామ పంచాయితీ ఏరియాలోని స్థలం 540 చ.గ.లలో డోరు నెం.2-55 గల ఆర్.సి.సి. డాబా ఇంటికి హద్దులు.

తూర్పు: అడ్డాల సత్యనారాయణ మరియు మద్దుల సుబ్రహమణ్యం గార్ల ఇల్లులు. **పడమర:** గోపినీడి నాగేశ్వరరావు మరియు తమ్మినీడి సత్యనారాయణ గార్ల ఇల్లులు. **ఉత్తరం:** పంచాయితీ రోడ్డు. **దక్షిణం:** పంచాయితీ రోడ్డు.

పై హద్దుల 540 చ.గ.ల స్థలంలో డోరు నెం.2-55 గల ఆర్.సి.సి. డాబా ఇల్లు, రివాజు ప్రకారం అమలు అయ్యే పూర్తి హక్కులతో,

డి. హెచ్.ఆర్. విలువ: రూ. 2,24,124/-

అమీనా విలువ: రూ. 50,00,000/-

అడ్డాల తులసీ వీర దాసు, బి.ఏ., బి.యల్.,
అడ్వకేట్, పాలకొల్లు

వేలం ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. 62/2016 in O.S. 163/15

Between:

దేగల కొండయ్య -***డిక్రీ హోల్డరు***

మరియు

తెనాలి విలియమ్ (died)
మరియు ఇతరులు -**రెస్పాండెంట్లు**

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్స్‌కి చెందిన ఈ క్రింద తెలియచేసిన షెడ్యూలు దాఖలా ఆస్తిని **ది. 27-09-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥** లగాయితూ బహిరంగ వేలం పై కోర్టులో వేయబును. కావలసినవారు వచ్చి బహిరంగ వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును. పాట పాడుకున్న వారు పాట మొత్తంలో 1/4 వంతు అదేరోజు సాయంత్రం గం॥ 5.00లలోపు కోర్టులో డిపాజిట్ చేయవలెను.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, గణపవరం సబ్ రిజిస్ట్రీ, గణపవరం గ్రామపంచాయతి, గణపవరం గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 244/1, బ్లాక్ 2లో 158.5 చ॥గజముల స్థలం లేక 136 చ॥మీటర్లు, యిందులోని ఆర్.సి.సి. బిల్డింగ్ మొదటి అంతస్తుతో సహా డో.నెం. 2-91 (పాత 2-72)కి హద్దులు.

తూర్పు: చిన్నం రామారావు గారి ఖాళీ స్థలం - 51.00, **దక్షిణం:** గాతల జయమ్మ గారి ఖాళీ స్థలం - 23.6, **పడమర:** తిర్రి యేసు ఖాళీ స్థలం - 59.6, **ఉత్తరం:** రాజ వీధి - 28.6.

పై హద్దుల మధ్యలో ఉన్న ఆర్.సి.సి. బిల్డింగ్ (మొదటి ఫ్లోర్)తో సహా, ద్వారబంధములు, కిటికీలు, పంచాయతీ నీళ్ళ కనెక్షన్, కరెంటు సర్వీసు కనెక్షన్‌తో సహా.

తాడేపల్లిగూడెం
ది.6-9-24

ఎం.వి.ఆర్.కృష్ణమోహన్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ సివిలు జడ్జి (సీనియర్ డివిజన్) నరసాపురం, ప॥గో॥జిల్లా వారి కోర్టులో

ఐ.పి. 18/2024

బిట్వీన్:

పిటీషనర్: గ్రంధి నాగ శ్రీనివాసరావు, తండ్రి, వెంకట రెడ్డినాయుడు, వయస్సు 42 సం.లు, నివాసం: డోరు నెం:55-9-11, ఏ.వి.యస్.కాలనీ, పాలకొల్లు, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.

వెర్సస్

రెస్పాండెంట్లు:

1) సుంకర బాబా సుబ్రహ్మణ్య సత్యనారాయణరావు, తండ్రి సుంకర ముసలయ్య, వయస్సు: 80 సం.లు, డాక్టర్, డోర్ నెం: 18-9-108, S.P. రోడ్ నియర్ సండే మార్కెట్, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

2) సుంకర మహేష్, తండ్రి సుంకర బాబా సుబ్రహ్మణ్య సత్యనారానాయణరావు, వయస్సు, 54 సం.లు, డాక్టర్, డోర్ నెం: 19-9-108, S.P. రోడ్ నియర్ సండే మార్కెట్, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

3) Smt. సుంకర పద్మప్రియ, భర్త: సుంకర మహేష్, వయస్సు: 52 సం.లు, డోర్ నెం: 19-9-108, S.P. రోడ్, నియర్ సండే మార్కెట్, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.,

4) Smt. సుంకర వెంకట కుసుమ, భర్త: సుంకర బాబా సుబ్రహ్మణ్య సత్యనానాయణరావు, వయస్సు: 75 సం.లు, డోర్ నెం: 18-9-108, S.P. రోడ్ నియర్ సండే మార్కెట్, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా..

5) Smt. దూసనపూడి శ్రీదేవి, భర్త: లక్ష్మయ్య నాయుడు, వయస్సు: 50 సం.లు, డోర్ నెం: 18-9-108, S.P. రోడ్, నియర్ సండే మార్కెట్, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

6) గొట్టుముక్కల వెంకట సత్యనారాయణ రాజు, తండ్రి: రామచంద్రరాజు, వయస్సు: 79 సం.లు, డోర్ నెం: 27-12-74/2, 36వ వార్డు, ఎ.యస్.ఆర్. నగర్, మూర్తిరాజు కాలేజ్ వీధి, శివరావు పేట, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

7) Smt. గొట్టుముక్కల బంగారమ్మ, భర్త గొట్టుముక్కల వెంకట సత్యనారాయణరాజు, వయస్సు: 71 సం.లు, డోర్ నెం 27-12-74/2, 36వ వార్డు, ఎ.యస్.ఆర్.నగర్, మూర్తిరాజు కాలేజ్ వీధి, శివరావు పేట, భీమవరం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

8) గెద్దాడ చిట్టి సుబ్బారావు, తండ్రి గెద్దాడ వీర రాఘవులు, వయస్సు: 65 సం.లు, డోర్ నెం. 2-273, రామాలయం వీధి, నియర్ శెట్టిబలిజ రామాలయం, రాయలం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

9) గెద్దాడ వెంకటరత్నం, తండ్రి: గెద్దాడ వీర రాఘవులు, వయస్సు: 68 సం.లు, డోర్ నెం: 2- 282/1, రామాలయం వీధి, నియర్ శెట్టిబలిజ రామాలయం, రాయలం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

10) మేదా రామ శేఖర్, తండ్రి: మేదా రామేశ్వరం, వయస్సు: 53 సం.లు, డాక్టర్, డోర్ నెం: 27-17, 44A, రామాలయం వీధి, నియర్ శెట్టిబలిజ రామాలయం, రాయలం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

11), ది అఫిషియల్ రిసీవర్, వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్, ఏలూరు,

పై నెంబరు ఐ.పి.నెం. 18/2024 లోని పిటీషనర్ తనని ఇన్సాల్వెంట్ గా ప్రకటించమని కోరుచూ పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది.13-09-2024 వ తేదీన** శ్రీ కోర్టు వారి ముందు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10-గంటల 30 నిముషములకు** హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తదుపరి గ్రంథము జరుపబడునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

యస్.కె.రామలింగేశ్వరరావు
పిటీషనర్ తరపు న్యాయవాది
పాలకొల్లు, ఫోన్ నెం. 9849132391

వేలము ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P No. 38/2019 IN O.S. No. 14/2013

Between:

యిళ్ళ నాగేశ్వరరావు ...***పిటీషనర్/DHR***

Vs

చెట్టి సావిత్రి ...***రెస్పాండెంట్/JDR***

పై నెంబర్ అమలు పిటిషన్‌లో శ్రీ కోర్టు వారి ఆదేశాలు మేరకు పిటీషనర్/DHR కు రావలసిన రిజిస్టర్డు తనఖా డిగ్రీ బాకీ వసూలు నిమిత్తం దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని **ది. 24-09-2024 సం॥ తేదిన ఉదయము 10.30 ని॥ లగాయుతు** శ్రీ కోర్టు వారిచే బహిరంగ వేలము వేయబడును. కావలసిన వారు శ్రీ కోర్టు వారి షరతులకు లోబడి వేలము పాటలో పాల్గొని పాడుకోవచ్చునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు సబ్-రిజిస్ట్రార్, యలమంచిలి రెవిన్యూ గ్రామ పరిధి, కస్పా గ్రామపంచాయితీ ఏరియాలో, R.S. NO.S 175/8, 175/3, 175/7, 175/5, & 175/6 లో ఎకరం 0.56 సెంట్లు స్థలము పల్లము భూమికి హద్దులు.

1వ ప్రతి: R.S. NO.S 175/8 పూరా 0.04 సెంట్స్ లో దక్షిణ వైపు తూర్పు దరే భూమికి హద్దులు:

తూర్పు: తమ్మినీడి వెంకట నారాయణ వగైరాల భూమి, **పడమర:** తమ్మినీడి పాపారావు తాలుకు ఈ నెంబర్ గల భూమి. **ఉత్తరం:** జక్కంశెట్టి ప్రభావతి గారి భూమి, **దక్షిణం:** తమ్మినీడి పాపారావు గారి భూమి.

ఈ హద్దుల మధ్య A.C. 0.04 సెంట్స్ భూమి పుర 0.51 సెంట్లలో.

2వ ప్రతి: R.S. NO.S. 175/3 పూరా 0.40 సెంట్స్ భూమి ఫుల్/పూరా భూమి.

3వ ప్రతి: R.S. NO.S 175/7 పూరా 0.41 సెంట్స్ భూమిలో 0.05 సెంట్స్ లేదా 1/2 సెంట్ పడమర దరే భూమికి హద్దులు.

తూర్పు: తమ్మినీడి పాపారావు, **పడమర:** పైన పేర్కొన్న ప్రతి R.S. NO.S 175/3, **ఉత్తరం:** తమ్మినీడి పాపారావు గారి భూమి. **దక్షిణం:** R.S. NO.S 175/5 దిగువ ప్రతి,

ఈ హద్దుల మధ్య A.C. 0.05 లేదా (1/2 సెంట్స్) భూమి.

4వ ప్రతి: R.S. NO.S 175/5 పూరా 0.11 సెంట్స్ భూమి.

5వ ప్రతి: R.S. NO.S 175/6 రు పూరా AC. 12 సెంట్స్‌లో పడమర వైపు భూమి 1/2 సెంట్స్ లేదా 0.05 సెంట్స్ భూమికి హద్దులు.

తూర్పు: తమ్మినీడి పాపారావు భూమి, **పడమర:** పై ప్రతి R.S. NO.S 175/5 ఈ నెంబర్ గల భూమి, **ఉత్తరం:** తమ్మినీడి పాపారావు భూమి, **దక్షిణం:** కాజా బ్రాంచి కాలువ.

ఈ పైన పేర్కొన్న హద్దుల మధ్య 0.0 1/2 సెంట్ల భూమి పూరా 12 సెంట్లలో.

పైన పేర్కొన్న 1 నుంచి 5 ప్రతుల హద్దుల మధ్య కలిపి మొత్తం 0.56 సెంట్ల పంట భూమి సదరు పూర్వమునుంచి పుట్టబడిన అనుభోగపు హక్కులతో వేలము జరుపబడును.

DHR విలువ: రూ. 3,00,000/-

ఆమిన విలువ: రూ. 11,20,000/-

సబ్-రిజిస్ట్రార్ విలువ రూ.

(శ్రీ కోర్టు వారి ఆదేశముల మేరకు)

నర్సాపురం
12-05-2018

SRI **S.K.R.R & I.S.S.M**
అడ్వకేట్

In the Court of the Senior Civil Judge, (Senior Division) Tadepalligudem

I.P.No. 19/2024

Between:

Sri Dasari Siva Duga Prasad S/o Gangayya, Hindu, Male, aged about 34 years, Dependant, resident of D.No. 10-3-1/3, Jangala Vari Street, Opp. Punthalo Musalamma Street, Thalla Mudunurupadu, Tadepalligudem, TPG Additional District Judge Court Jurisdiction ***...Petitioner***

AND

Smt. Karri Dhana Lakshmi & Others ***...Respondents***

RESPONDENTS:

1. Smt. Karri Dhana Lakshmi, W/o Subbi Reddy, Hindu, Female, aged about 57 years, Business, resident of D.No. 10-79-4/3, SMR Street, Thalla Mudunurupadu, Tadepalligudem. TPG Additional District Judge Court Jurisdiction

2. Smt. Karri Dhana Lakshmi W/o Srinivas, Hindu, Female, aged about 49 years, Business, resident of D.No. 10-3-11/3, Jangala Vari Street. Opp. Punthalo Musalamma Street, Thalla Mudunurupadu, Tadepalligudem, TPG Additional District Judge Court Jurisdiction

3. Smt.Pamarthi Satyaveni W/o Chandra Sekhar. Hindu, Female, aged about 35 years, Business, resident of D.No. 6-3/6/4, B.N. Reddy Colony, Mahabub Nagar, Telangana State

4. Sri Dwarampudi Prem Kiran Reddy S/o Adi Reddy, Hindu, Male, aged about 35 years, Business, resident of D.No. 10-15-20. Thalla Mudunurupadu, Tadepalligudem, TPG Additional District Judge Court Jurisdiction

5. Smt. Kallempudi Jyothi W/o Srinivasa Rao. Hindu, Female, aged about 45 years, Business. resident of D.No. 26-163, Opposite Panchayath Office, Yanamala Kuduru, Krishna District

6. Sri Satti Venkata Sathish Reddy S/o Krishna Reddy, Hindu, Male, aged about 39 years, Business, resident of D.No. 10-21-6, Time Centre Street, Thalla Mudunurupadu, Tadepalligudem, TPG Additional District Judge Court Jurisdiction

7. Smt. Guttikonda Durga W/o Anjaneyulu, Hindu, Female, aged about 52 years, Business, resident of D.No. 10-16-1/1, Satti vari Street, Thalla Mudunurupadu, Tadepalligudem. TPG Additional District Judge Court Jurisdiction

8. Sri Karri Ramesh Reddy S/o Krishna Reddy, Hindu, Male, aged about 53 years, Business, resident of D.No. 10-14-27/1, Pedda Veedhi, Ramalayam Street, Thalla Mudunurupadu. Tadepalligudem, TPG Additional District Judge Court Jurisdiction

9. Sri Komali Srinivas S/o Sarangadharudu, Hindu, Male, aged about 55 years, Business, resident of D.No.3-350, Bobbilanka Village, Seethanagaram mandal, RJY District Judge Court Jurisdiction

10. Sri Theegireddy Aravala Raju S/o Satyanarayana, Hindu, Male, aged about 35 years, Business, resident of D.No. 2-337, Munukodali, Seethanagaram Mandal, RJY District Judge Court JurisdictionCourt Jurisdiction

11. The Official Receiver. West Godavari District, Court Complex, Eluru, Eluru District

I.P. No. 19/2022 పిటీషనులో పిటీషనరు అయిన దాసరి శివ దుర్గాప్రసాదు అనువారు పై రెస్పాండెంట్లు వద్ద అప్పు తీసుకుని రొయ్యలు మరియు చేపల చెరువులు అద్దెకు తీసుకొని నష్టం వచ్చిన కారణముగా అప్పులు తీర్చలేని పరిస్థితులు వలన శ్రీ కోర్టులో రెస్పాండెంట్లుపై పిటీషనరు Insolvent Declare చెయ్యమని కోరుచూ Insolvency Petition దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనరును Insolvent గా డిక్లేర్ చేయుటలో ఎవరికైన అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 18-9-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లు** లగాయితూ శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేక న్యాయవాది ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకొనవచ్చునని ఈ బహిరంగ ప్రకటన ద్వారా శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు తెలియపర్చడమైనది.

ముద్దన శ్రీనివాసరావు, న్యాయవాది
తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం
08-9-2024
సెల్: 9948337320